---

పొద్దైనా తిరగముందే చుక్కైనా పొడవకముందే రెక్కలు కట్టుకు ఎగిరొచ్చావేమయ్యా

బలే మావయ్యా నే రాను పోవయ్యా ॥ పొద్దైనా ॥

కిటికీ తీసి చిటికె వేసి అదిలించేవు నన్నడుగొచ్చావు

ఎవరూలేని సమయం చూసి యేమని వచ్చావు నీవేమిటి తెచ్చావు

అన్యం పుణ్యం తెలియని నన్ను అలుసెందుకు చేస్తావు బలే మావయ్యా నే రాను పోవయ్యా

చనువిస్తే చాలు చిలిపితనాలు చూపెదవేల నీ గుణాలు మానవిదేల ॥2॥

విలాసాలకి కులాసాలకి వేలా పాలా లేదా పదుగురి కంట పడితే తంట పరువే పోవును కాదా

బలే మావయ్యా నే రాను పోవయ్యా

కడదాకా నిను విడవను నేనుని కబుర్లు చెప్పేవు ఏవో కదలే అల్లేవు

కమ్మని మాటలు నమ్మేసి తీయని కలలే కన్నాను నీ వలలో పడ్డాను

కళ్ళకు నచ్చిన కానుకలిచ్చి కాదని నేనంటాన బలే మావయ్యా నే రాను పోవయ్యా నే రాను పోవయ్యా

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy